తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

27 జులై 2025

సంపుటి : 2

సంచిక : 346

పేజీలు : 8

వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ దగా

- ఇతరుల వీర్యకణాలతో స్త్రీకి గర్భం
- డిఎన్ఎ టెస్టుతో బట్టబయలైన మోసం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

2లో



## 30న నిసార్ రాకెట్ ప్రయోగం

2లో

- అమెరికాతో సంయుక్తంగా తయారీ
- క్రయోజెనిక్ ఇంజన్ సాంకేతికతలో భారత్ విజయం



## సిద్ధాంత రాజకీయాలు లేవు..

# స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తున్నాయ్

- తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక
- సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్
- జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదాన కార్యక్రమంలో సిఎం

హైదరాబాద్,(తరంగాలు)

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే ప్యత్రేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్



ఫౌండేషన్ సొసైటీ–, ఇక్‌ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

మిగతా 2లో

# సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం

- గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది
- కాలానుగుణంగా జాగృతి పంథా మార్చుకుంటోంది
- ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి
- లీడర్‌గా ఎదగాలనుకున్న వారికి జాగృతి అండ
- లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్(తరంగాలు) కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు .తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన

మిగతా 2లో




## భూ ఉపరితలంలో జార్ఖండ్ వద్ద వాయుగుండం

ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాలకు భారీ వర్ష సూచన





## నేతలకన్నా పార్టీయే సుప్రీం

- కాంగ్రెస్ బిసి పాలిటిక్స్ పేరుతో మోసం
- బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు



పనాజి,(తరంగాలు)

గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు– పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు. ఆయన వెంట కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు

మిగతా 2లో

## గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే

# ప్రజలకు ఇబ్బందులు

- డ్రెయిన్ల ఆక్రమణలను తొలగించాలి
- తొలగింపుతో ఇళ్లు కోల్పోయిన వారికి టిడ్కో ఇళ్లు
- ప్రజలను ఇబ్బంది పెట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశం కాదు–మంత్రి నారాయణ

విజయవాడ, (తరంగాలు)

గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల విజయవాడ ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు. నగరంలో డ్రెయిన్ల నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం మధ్యలో నిలిపివేయడంతో వర్షపు నీరు బయటకు వెళ్లకుండా అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. విజయవాడ నగరంలో అవుట్ ఫాల్ డ్రెయిన్ల నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.

మిగతా 2లో






## తెలంగాణలో పిజి ఈసెట్, లాసెట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల

ఈ నెల 26న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు

వివరాలు 2లో

# గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రజలకు ఇబ్బందులు



(మొదటి పేజి (తరువాయి)

డ్రెయిన్లను ఆక్రమించడంతో వర్షపు నీరు నిల్వ ఉండిపోయి సమస్యలు వస్తున్నాయని అన్నారు. డ్రెయిన్ల ఆక్రమణలను వెంటనే మార్కింగ్ చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజయవాడ నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. శనివారం విజయవాడ లో మంత్రి నారాయణ సుడిగాలి పర్యటన చేసారు. నగరంలోని గుణదల పుల్లేటికట్ట, దర్శిపేట, పకీరు గూడెంలో అవుట్ ఫాల్ డ్రెయిన్లు, బెంజిసర్కిల్ ఫ్లైఓవర్ దిగువన వర్షం నీరు నిల్వ ఉండే ప్రాంతాలతో పాటు ఆటోనగర్ లోని వీఎంసీ శాటిలైట్ స్టేషన్ ను మంత్రి నారాయణ పరిశీలించారు. కొన్ని చోట్ల డ్రెయిన్లు వెడల్పుగా ఉండగా మరికొన్ని చోట్ల ఇరుకుగా ఉండటంపై అధికారులను వివరణ అడిగారు. మరికొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలతో పాటు ప్రహరీగోడలను అవుట్ ఫాల్ డ్రెయిన్ల ను ఆక్రమించి నిర్మించడాన్ని గుర్తించారు. అవుట్ ఫాల్ డ్రెయిన్లు ప్రవాహానికి ఇబ్బందిగా మారిన అక్రమ కట్టడాలు తొలగించాలని వియంసీ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసారు.

విజయవాడ సిటీలో వర్షపు నీరు బయటికి వెళ్లేలా డ్రైనేజీల నిర్మాణానికి 2014 -19 మధ్య కాలంలో 500 కోట్లతో పనులు ప్రారంభించి 55 శాతం పూర్తిచేసామన్నారు. అయితే గత ప్రభుత్వం ఆ పనులను నిలిపేసింది. దీంతో వర్షపు నీరు సిటీలో నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి ఎదురవుతుంది. మరోవైపు చాలాచోట్ల డ్రెయిన్లు ఆక్రమణకు గురయ్యాయి. 10 అడుగులు ఉండాల్సిన చోట డ్రెయిన్లు 2 అడుగులు మాత్రమే ఉన్నాయి. ఇలాగైతే నీరు బయటకు ఎలా వెళ్తుందన్నారు. అందుకే

ఆక్రమణలను మార్కింగ్ చేసి డ్రెయిన్లు వెడల్పు చేయాలని కమిషనర్ ను ఆదేశించాను. ఆక్రమణలు ఉన్న చోట స్థానిక ప్రజాప్రతినిధులు వారితో మాట్లాడతారు. ఎవరైనా ఇళ్లు కోల్పోతుంటే వారికి టిడ్కో ఇళ్లు కేటాయిస్తాం. పేదలను ఇబ్బంది పెట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశం కాదని, కానీ ప్రజల ఇబ్బందులు తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వీఎంసీ, సీఆర్డీయే నిధులతో విజయవాడలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు చేస్తామన్నారు. సెప్టెంబర్ నుంచి పనులు ప్రారంభించి 6 నెలల్లో పూర్తి చేసి వచ్చే వర్షాకాలం నాటికి విజయవాడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని మంత్రి నారాయణ తెలిపారు. పర్యటనలో ప్రజారోగ్య విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ ప్రభాకర్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ ఎం ధ్యానచంద్ర, వీఎంసీ చీఫ్ ఇంజినీర్ శ్రీనాధ్ రెడ్డి, ఇతర ఇంజినీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేతలకన్నా పార్టీయే సుప్రీం

మహబూబ్ నగర్,జూలై26: బీజేపీలో ఎంత పెద్ద నాయకుడైన సరే పార్టీనే సుప్రీమని తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు స్పష్టం చేశారు. పార్టీ ముందు అంతా ఒక్కటేనని అన్నారు. శనివారం రామచందర్ రావు మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎమ్మెల్సీగా నన్ను గెలిపించిన పాలమూరు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. పాలమూరు నుంచి ఇంకా వలసలు తగ్గలేదని.. పాలమూరు జిల్లా బిడ్డగా సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని పట్టించుకోవాలని కోరారు. కాంగ్రెస్ కులగుణన ఒక బూటకమని.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం ప్రజలన మోసం చేయడమేనని విమర్శించారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తేల్చి చెప్పారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారని అన్నారు. దీనికి బిజెపి వ్యతిరేకమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తిరగటమే సరిపోయిందని.. రాష్ట్రంలో పరిపాలనా ఆటకెక్కిందని దుయ్యబట్టారు. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి రేవంత్ రెడ్డికి లేనే లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. పాలమూరు జిల్లా భవిష్యత్‌లో బీజేపీ అడ్డాగా మారుతోందని ధీమా వ్యక్తం చేశారు.

# 30న నిసార్ రాకెట్ ప్రయోగం

బెంగలూరు,జూలై26 భారత్, అమెరికా కలిసి సంయుక్తంగా తయారు చేసిన 'ఎర్త్ ఇమేజింగ్ శాటిలైట్ అయిన సింథటిక్ ఎపర్చర్ రాడార్ శాటిలైట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. ఇది ఒక సాంకేతిక అద్భుతం, గేమ్ ఛేంజర్‌గా మారుతుందని చెబుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు నుంచి ప్రాణాలను కాపాడేందుకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుంది. 1.3 బిలియన్ డాలర్ల పైగా ఖర్చుతో భారత్, అమెరికాలు కలిసి ఈ శాటిలైట్‌ని రూపొందించాయి. భారత్ లోని శ్రీహరికోట లాంచింగ్ సెంటర్ నుంచి ఈ ఉపగ్రహ ప్రయోగం జరుగుతుంది. భారతీయ రాకెట్ ద్వారా నిసార్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ఒకప్పుడు, 90లలో అమెరికన్లు ఈ రాకెట్ అభివృద్ధిని దెబ్బతీయాలని చూశారు, ఇప్పుడు అదే రాకెట్ ద్వారా నిసార్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టబడుతుంది. జూలై 30న ఈ రాకెట్ శ్రీహరికోట నుంచి లాంచ్ చేయబడుతుంది.ఇస్రో చెబుతున్న దాని ప్రకారం.. నిసార్ ఉపగ్రహం 2392 కిలోల బరువు ఉంటుంది. 12 రోజుల వ్యవధిలో ఇది మొత్తం భూమిని అన్ని వాతావరణాలు, పగలు, రాత్రుల్ని స్కాన్ చేసి డేటా ఇస్తుంది. నిసార్ భూమి ఉపరితలంపై మార్పులను, మంచు పలకల కదలికలు, వృక్ష సంపద మార్పులు చేర్పులను గుర్తించగలదు. దీనిని జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మార్క్ 2 రాకెట్ ఉపయోగించి ప్రయోగిస్తారు.

# సిద్ధాంత రాజకీయాలు లేవు.. స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తాన్నాయ్

(మొదటి పేజి (తరువాయి)

ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమెక్రసీ తొలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు- అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడే వారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్తుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్శిల నుంచే సిద్ధాంత పరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక



విలువలు తగ్గి.. పొలిటికల్ మెనేజ్‌మెంట్ పెరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు.. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం






ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుఉ టిడిపి శ్రేణులు కూడా హాజరయ్యారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు, నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయంగా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్.. గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.

# సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం

(మొదటి పేజి (తరువాయి)

అవసరం ఉందన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించుకోవడమే లీడర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు.

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొంపల్లి శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న లీడర్ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. జాగృతి కార్యకర్తలకు మానవీయ, సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అలాగే నాయకత్వ లక్షణాలు ఎలా ఉండాలో ఆమె వివరంగా తెలిపారు. ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి. తల్లి గర్భంలో నుంచి ఎవరూ నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందు కెళ్లేవాడే నాయకుడవుతాడు తప్ప.. మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాలేడని అన్నారు. సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ 11 స్థానంలో ఉందని ఓ సర్వేలో తేలింది. తోటివారి గోప్యతకు, మర్యాదకు భంగం వాటిల్లకుండా పదునైన విమర్శలు చేయడం నేర్చుకోండి. పక్కవాడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థం. మహాత్మాగాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యే గానో, ఎంపీగానో లేరు. కానీ, ఇప్పటికీ ఆయన్ని గుర్తు చేసుకుంటాం. సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతీ మనుగడ సాధించలేదు. సాంస్కృతిక నేపథ్యం లేని జాతి.. పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిది. తెలంగాణ జాతికి అద్భుతమైన నేపథ్యం ఉంది. దానిని పరిరక్షించేందుకే 'జాగృతి' పని చేస్తుంది. తెలంగాణ ఉద్యమ కాలంలో యాసను అవహేళన చేసిన ఓ వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా,



ఎంత పెద్ద సమస్య అయినా ఎదురొడ్డి నిలిచిన సంస్థ ఇది. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం పని చేశాం. వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పని చేశాం. రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరకోబోదని కవిత అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యవస్థతోనైనా, ఎంతటి పెట్టుబడి వ్యవస్థతోనైనా జాగృతి నిలబడి పోరాడిందని కవిత పేర్కొన్నారు. జాగృతి లాంటి సంస్థలు తరచూ పుట్టవు, పుట్టినవి చరిత్రలో నిలవడం చాలా అరుదని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక సంస్థ మాత్రమే కాక, ఒక ఉద్యమంగా ప్రజలలో పెంపొందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోందని చెప్పారు. అలాగే, నాయకత్వం అంటే హోదా కాదు.. ప్రజా స్పృహ అని పేర్కొన్నారు. ఇంట్లో ఉండే ఇల్లాలు మొదటి లీడర్.. అని మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఇంట్లో ప్రతి ఒక్కరి అవసరాలను ముందుగా గుర్తించి, తగినంత జాగ్రత్త తీసుకునే మహిళలే నిజమైన నాయకులు అని చెప్పుకొచ్చారు. అదే విధంగా, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని.. పరిష్కార మార్గాలు అన్వేషించే వాడే నిజమైన నాయకుడని ఆమె అభిప్రాయపడ్డారు. సామాజిక స్పృహే మంచి నాయకుడి ప్రథమ లక్షణమని కవిత అన్నారు.

# సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ దగా

హైదరాబాద్,జూలై26 : సికింద్రాబాద్‌లోని టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ బాగోతం బయటపడింది. భరత్ వీర్యంతో కాకుండా ఇతరుల వీర్యంతో ఓ స్త్రీకి గర్భం వచ్చేలా చేశారు.ఈ సెంటర్‌పై పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించారు. పిల్లల కోసం టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఓ మహిళ ఆశ్రయించారు. తన భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని ఆమె కోరారు. వేరే వారి వీర్యకణాలతో సంతానం కలిగించారు వైద్యురాలు. అనుమానం వచ్చి డీఎన్ఏ టెస్ట్ చేయించారు దంపతులు. కడుపులో ఉన్న శిశువు డీఎన్ఏ వేరే వారిదిగా తేలడంతో ఆ దంపతులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వచ్చిన దంపతులకు మగ బిడ్డ జన్మించింది. బిడ్డ ఎదుగుతున్న కొద్దీ అనారోగ్య సమస్యలు వచ్చాయి. కొన్ని రోజుల క్రితమే పుట్టిన బాబుకి కేన్సర్ అని తేలడంతో దంపతులు షాక్‌కి గురయ్యారు. ఈ విషయం తెలియడంతో వెంటనే మరో డాక్టర్‌ను కలిశారు దంపతులు. డీఎన్ఏ టెస్ట్ చేయించ డంతో అసలు విషయం వెలుగు లోకి వచ్చింది. అయితే తొమ్మిదేళ్ల క్రితం సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను సీజ్ చేశారు. అక్రమంగా అనుమతులు పొంది.. మళ్లీ నిర్వహిస్తున్నారు డాక్టర్ నమ్రత. రెండు గంటలుగా రెవెన్యూ, పోలీస్, వైద్య శాఖల ఉన్నతాధికారులు సృష్టి సెంటర్‌లో తనిఖీలు చేపట్టారు.

# భూ ఉపరితలంలో జార్ఖండ్ వద్ద వాయుగుండం



అమరావతి,జూలై26 ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే సూచన ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగ్లాదేశ్- పశ్చిమ బెంగాల్ తీరాల మధ్యన ఏర్పడిన వాయుగుండం భూ ఉపరితలంలోకి ప్రవేశించింది. ఇది ప్రస్తుతం ఝార్ఖండ్ ప్రాంతంపై కేంద్రీకృత మయ్యింది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం .... ఈ వాయుగుండం మరికొద్ది గంటలపాటు- ఉత్తర భారతదేశంపై కొనసాగుతూ బలహీనపడే అవకాశం ఉందని తెలిపింది. ఇక, ఈ వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మరి కొన్ని జిల్లాల్లో ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, గంటకు 50 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం కారణంగా పోర్ట్ అధికారులు 3 వ నెంబర్ ప్రమాద హెచ్చరికలను కొనసాగిస్తున్నారు. తీర ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు, వచ్చే వారం బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. దీని వల్ల రానున్న వారం కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు అధికారుల సూచనలను పాటించాలి, తీరప్రాంతాల వారు అలర్టుగా ఉండాలని ఐఎండీ తెలిపింది.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.



మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం, జులై. 26, (తరంగాలు) వస్తువుల ఎగుమతి దిగుమతి చేస్తూ దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోసిస్తున్న హమాలీల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. సంఘం రాష్ట్ర మహాసభల పిలుపులో భాగంగా జులై 31న జిల్లా కేంద్రాల్లోజరుగుప్రదర్శన,ధర్నాలు జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా కేసముద్రంలో కరపత్రాలు పంచుతూ ఆవిష్కరణ చేయడం జరిగింది. సుమారు నాలుగు కోట్ల మంది దేశవ్యాప్తంగా హమాలి కార్మికులు ఉన్నారని, రాష్ట్రంలో ఐదు లక్షల మంది రోజు అనేక వస్తువులు ఎగుమతి దిగుమతులు చేస్తున్నారని వారికి కనీస వేతనాలుచట్టం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రవి డిమాండ్ చేశారు. రెక్కలు ముక్కలు చేసుకుని పొద్దంతా కష్టపడ్డ కార్మికునికి కనీస కూలి గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల వల్ల నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి వచ్చే కూలి జీతం సరిపోవటం లేదని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోల్డ్ తీసుకొచ్చి కార్మిక వర్గ సమస్యలపైపుండు మీద కారం చల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు కనీస వేతనం 26000 ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం అందించాలని తదితర డిమాండ్లపై ఈనెల 31న జిల్లా కేంద్రాలలో జరుగు నిరసన ప్రదర్శన జయప్రదం చేయాలని రవి పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు గూగుల్లోత్ సురేష్, రవీందర్ వెంకన్న ఎల్లయ్య రాములు, లక్ష్మయ్య మంకీ లాల్ తదితరులు పాల్గొన్నారు...

## బావను హత్య చేసిన బావమరిది..

**వివరాలను వెల్లడించిన డీఎస్పీ తిరుపతిరావు.**



మహబూబాబాద్ ప్రతినిధి కేసముద్రం, జూలై. 26, (తరంగాలు) మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో ఈనెల 23న భూమి తగాదాల విషయంలో సొంత బావను హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది. డీఎస్పీ తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కొనకండ మల్లేష్ అతని భార్య ఉమా ఇరువురు కలిసి కొనకండ మల్లేష్ బావ అయిన కంకాల ఉప్పలయ్య (50) తన తండ్రి పేరు మీద ఉన్న మూడు ఎకరాల 10 గుంటల భూమిని నిందితుడు మల్లేష్ కి తెలియకుండానే ఉప్పలయ్య తన పేరు, తన భార్య పేరు మీద నిందితుడి అక్కల పేరు పైన రిజిస్ట్రేషన్ చేయించుకున్న నేపథ్యంలో తరచూ బావ బామ్మర్దుల మధ్యలో గొడవలు జరుగుతూ ఉండేవని, ఈ మేరకు గొర్లను మేపుతుండగా ఉప్పలయ్య బావమరిది కొనకొండ మల్లేష్ అతని భార్య ఉమా ఇరువురు కలిసి పన్నాగంతో తమ వెంట తెచ్చుకున్న స్టీల్ రాడ్డు, కత్తి, సలాక్లతో ఉప్పలయ్య తలపై బలంగా కొట్టగా ఉప్పలయ్య అక్కడికక్కడే క్రిందపడి మృతి చెందాడని, అనంతరం హత్య చేసిఇరువురుమరణాయుధాలతో తమ బండిపై వెళ్తూ ఊరి చివరనగడ్డివాములోమరణాయుధాలను దాచిపెట్టి వరంగల్ వైపు పారిపోయి గొడ్డు గోదా చూసుకొనుటకు ఉప్పరపల్లిలోని వాళ్ళ ఇంటికి వెళుతుండగా ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద వారి ఇరువురిని పోలీసులు అరెస్టు చేసి ద్విచక్ర వాహనము, సెల్ ఫోన్ ,స్టీలు రాడ్ ,కత్తి ఇనుప సువ్వా స్వాధీనం చేసుకొనైనదని వెల్లడించారు. ఈ కేసులో నేరస్తులను సకాలంలో పట్టుకున్న రూరల్ సీఐ సర్వయ్య ,ఎస్సైలు కరుణాకర్, నరేష్, రవికిరణ్, దీపిక , కేసముద్రం పోలీస్ సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేక ఐపీఎస్ అభినందించారని పేర్కొన్నారు.

## మృతుని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఆర్థిక సాయం.



జులై 26 తరంగాలు ప్రతినిధి తలకొండపల్లి మండలం వెంకట్రావు పేట గ్రామంలో గత వారం రోజుల క్రితం బంగారుగడ్డ జానయ్య అకస్మాత్తుగా మరణించడం జరిగింది. ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆ కుటుంబాన్నిపరామర్శించి3000రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రమేష్. బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు. ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాసరెడ్డి. తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్. మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య. మాజీ వార్డ్ మెంబర్స్ తోట పాండురంగయ్య. పోలే ఎల్లయ్య. బిద్దులవిష్ణు. షబానా. అసత్. గాజుల అశోక్. తోట శ్రీనివాస్ ఎండి జాంగిర్. కానుగుల సత్యనారాయణ. ఐలయ్య. చెన్నయ్య. రాములు. మల్లయ్య. తదితరులు పాల్గొన్నారు

# దేశ రక్షకుడు, దేశ పోషకుడికి నేటి సమాజంలో ఒకే స్థానం ఇవ్వండిబీ

**ముందు దేశం..!తర్వాత కుటుంబం.డా : నాగరాజు కందుల.......**



మహబూబాబాద్,ప్రతినిధి, జులై. 27, ( తరంగాలు) దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ, జూలై 26, 2025న, మానుకోటలో నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో 26వ కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు మరియు స్వాతంత్ర్య సమరయోధురాలు నీరా ఆర్య గారి 27వ వర్ధంతి ఘనంగా నిర్వహించబడినది. ఈ సందర్భంగా నేతాజీ సేవా సమితివ్యవస్థాపకుడుడా. కందులనాగరాజుమాట్లాడుతూజీవితం అంటే రుచి తెలియకముందే జీవితాన్ని దేశానికి అంకితంచేసిజవానుఅయ్యాడ ు.బొమ్మలతో ఆడాల్సిన వయసులో నాగలి పట్టిన వాడు రైతు. ఒకరు భరతమాతను రక్షిస్తే, మరొకరు దేశాన్ని పోషిస్తారుబీసరిహద్దులను కాపాడేవాడు జవాను అయితే, నేలకు జీవం పోసేవాడు రైతు. వీరిద్దరి బట్టలు వేరైనా గమ్యం ఒక్కటే %-% మార్గాలు వేరైనా త్యాగం మాత్రం ఒకటే. ఒకరు దేశపౌరుల గుండెలోజెండాఎగ రవేస్తే,మరొకరుప్రతిఇంట్లోఅన్నంపొంగిస్తారు. అలాగే అలాగే "దేశం కోసం సమయాన్ని ఇవ్వండి దేశ సైనికులుగా మారండిబీభూమి కోసం చెమటను చిందించండి , ప్రతిఒక్కరి కడుపు నింపే రైతుగా ఎదగండి. జై జవాన్ జై కిసాన్!" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధురాలు నీరా ఆర్య గారి దేశభక్తి, త్యాగం గురించి వివరించారు. బ్రిటిష్ కాలంలో నేతాజీని పట్టుకోవాలని బ్రిటిష్ సిఐడి ఆఫీసర్ అయిన శీతల ప్రసాద్ కు ఆదేశాలు వచ్చినప్పుడు, ఆఫీసులో పనిచేస్తున్న నీరా ఆర్య గారు, నేతాజీ మీద జరిగే ముప్పును ముందుగానే తెలుసుకున్నారు. తన భర్త నేతాజీని పట్టుకుని దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని అడ్డుకుంటాడని భావించి, తానే తన భర్తను హతమార్చి 'ముందుగా దేశం తర్వాతకుటుంబం'అనేఘనసందేశాన్ని దేశానికి అందించారు. బ్రిటిష్ ప్రభుత్వం శీతల ప్రసాద్ ని నీరాఆర్యహతమార్చినందుకుగాను కాలాపాని జైలులో బంధించి నేతాజీ ఎక్కడున్నాడు అని ఆమెను ప్రశ్నించగా నేతాజీ నా గుండెల్లో ఉన్నాడు అని సమాధానం ఇచ్చింది అప్పుడు బ్రిటిష్ వారు ఎంతో క్రూరత్వంగా తమ యొక్క రొమ్మును కత్తిరించి చిత్రహింసలు చేసింది అయినా ఆమె యొక్క నోటి నుండి నేతాజీజాడతెలుసుకోలేకపోయారు. ఆవిడ నేతాజీ ఐ ఎన్ ఏ లో ఝాన్సీ లక్ష్మీబాయిరెజిమెంట్‌లోమొదటిమహిళాగూఢచారిణిగా సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉపాధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఉప కార్యదర్శి కురియావుల గంగాధర్, కోశాధికారి మైసరోహిత్, ఆర్గనైజింగ్ సెక్రటరీబోనగిరిలక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కో సెక్రెటరీ వోబ్బిలి శెట్టి రామకృష్ణ, ప్రముఖ వ్యాపారవేత్త బవిరిశెట్టి శ్రీనివాస్, గుండెపాక నాగరాజు, మాజీ సైనికులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సక్రమ ప్రవర్తనను అలవర్చుకోని సన్మార్గంలో నడవాలి

- ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్ఫూర్తి కార్యక్రమంలో తహసిల్దార్ మహ్మద్ అబీద్ అలీ.
- విద్యార్థులు క్రమశిక్షణతో అనుకున్న లక్ష్యాలు సాధించాలి: హెచ్ఎం జయ.





చెన్నారావుపేట జులై 26 (తరంగాలు) చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా జీవన నైపుణ్యాలు , మానసిక వికాసం, కెరీర్ గైడెన్స్ మరియు కౌన్సిలింగ్ పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ అబీర్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలిసారిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో జీవన నైపుణ్యాలు, మానసిక వికాసం పెంపొందించేందుకు స్ఫూర్తి కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంపొందించుకొని ఎన్ని సమస్యలు ఎదురైనా వాటిని తట్టుకుని సమయస్ఫూర్తితో జీవితంలో రాణించాలని కోరారు. సన్మార్గంలో నడవాలని, సక్రమ ప్రవర్తనను అలవర్చుకోవాలని తెలిపారు .జీవన నైపుణ్యాల అభివృద్ధి కోసం విద్యార్థులు అనుస రించాల్సిన మార్గాలను గురించి వివరిం చారు. విద్యార్థులు సహానుభూతి, భావ ప్రసార సామర్థ్యం, ఒత్తిడిని తట్టుకోవడం, యుక్త వయసులో ఎదురయ్యే సమస్యలను అర్థం చేసుకోవడం, సృజనాత్మక ఆలోచన నైపుణ్యం, నిర్ణయాలు తీసుకునే నైపుణ్యం, సమస్య పరిష్కార నైపుణ్యం, విమర్శనాత్మక ఆలోచన ధోరణి, పరస్పర వ్యక్తిగత సంబంధాల నైపుణ్యం ఎలా కలిగి ఉండాలో వివరించారు. విద్యార్థులు కోపం,భయం, ద్వేషం, ఈర్ష్య, అసూయ, ప్రతీకారం లాంటి లక్షణాలను విడనాడి ఉత్తమమైన జీవన విలువలను కలిగి ఉండాలని ఉద్బోధించారు. పరీక్షలు అంటే భయపడటం మానుకోవాలని, అర్థవంతంగా చదవాలనివివరించారు. ఉప్పరపల్లి. పాఠశాల విద్యార్థులు పాఠ్య, పాఠ్యేతర,సహపాఠ్య కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని మండల స్థాయి నుండి జాతీయ స్థాయికి వెళ్లారని, అన్ని రంగాలలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. హెచ్ఎం జయ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పైన దృష్టి సారించాలని, లక్ష్యాలను ఏర్పరచుకొని సాధన చేయాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యార్థి జీవితాన్ని గడపాలని, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చుటకు పాటుపడాలని కోరారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకొని మానసిక వికాసం పెంపొందించు కోవాలని, చదువుతో పాటు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలవిద్యార్థులు మరియు ఉపాధ్యాయులు,ఆర్ ఐ రషీద్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం..

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు.**



మహబూబాబాద్ ప్రతినిధి కేసముద్రం, జూలై. 26, (తరంగాలు)ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం మని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లంనాగేశ్వరరావుఅన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, ఆదేశాలమేరకు లబ్ధిదారునితో మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కల నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మొదటి దశలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మొదటి విడుదల మంజూరు కానీ లబ్ధిదారులకురెండో విడుదల తప్పనిసరిగా లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులురావులమురళి,బండారుదయాకర్,అల్లంవెంకన్న ,కన్నెయాకయ్య,ఇందిరమ్మకమిటీసభ్యులుపోలేపాకనాగరాజు,తరాలసుధాకర్,బాధ్యనాయక్,బాలునాయక్,జల్లంపల్లి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్స్ ఎండీ ఆయుబ్ ఖాన్,చింతకుంట్లయాదగిరి,దామరకొండ ప్రవీణ్, భూమటి పురుషోత్తం రావు,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్,అల్లం నిరంజన్ యాదవ్,ఎండీనవాజ్అహ్మద్,తోటసుధాకర్,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి తోట అఖిల్,పరకాల కుమార్, ఎండిరఫీ,ఎండీసమీర్,యశ్వంత్,ప్రభు, బల్మోహన్,విజేందర్ రెడ్డి,తోట మధు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి..
- ఎస్సై నాగరాజుతో కలిసి ఎరువుల దుకాణాల సందర్శన.





పాలేరు ఆర్సీ,26 జులై (తరంగాలు) : ఎరువుల విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దని దుకాణ దారులను మండల ఏవో రామడుగు వాణి కోరారు. శనివారం కూసుమంచి మండలంలోని జక్కేపల్లి, పెరిక సింగారం (కల్లూరు గూడెం) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, కూసుమంచి మండలం సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, కలిసి సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో యూరియా నిల్వలను ఉంచాలని, రైతుల అవసరాలకు అనుగుణంగా ఉదయం 8 గంటల నుండి ఎరువులను పంపిణీ చేయాలని సూచించారు. ఎరువుల విక్రయాన్ని పీఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే జరపాలని, రైతు వారీగా యూరియా విక్రయాలను నమోదు చేయాలని, రైతులకు కనపడే విధంగా ఎరువుల నిల్వల వివరాలను తెలుపుతూ స్టాక్ బోర్డును ప్రతిరోజూ ప్రదర్శించాలని తెలియజేశారు. ఎరువుల పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వంశీకృష్ణ, నవీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థిని చితకబాదిన అక్షర స్కూల్ టీచర్

## అక్షర స్కూల్ యజమాన్యం పై చర్యలు తీసుకోండి



తలకొండపల్లి.జూలై 26 తరంగాలు ప్రతినిధిరంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో అక్షర స్కూల్ విద్యార్థిని చితకబాదిన టీచర్, సాయంత్రం ఇంటికి రాగానే విద్యార్థి తన తల్లిదండ్రులతో ఏడుస్తూ దెబ్బలు చూపించగా ఏళ్ల అచ్చులు కనిపించడంతో అక్షర స్కూల్ యాజమాన్యాన్ని విద్యార్థి తల్లిదండ్రులు కొట్టిన దెబ్బలని చూపించగా మేము కొట్టలేదని బుకా ఇచ్చారు. విద్యార్థులు చదువుకోవడానికి వేల రూపాయలు ఖర్చు చేసి చదివిస్తుండగా కొందరు టీచర్స్ విద్యార్థుల పట్ల ఎందుకు ఇంత కూరగా వివరిస్తున్నారు అని తల్లిదండ్రులు వాపోతున్నారు. తక్షణమే అక్షర స్కూల్ యజమాన్యం పై చర్యలు చేపట్టి తగిన న్యాయం విద్యార్థికి జరగాలని తల్లిదండ్రులుకోరుకుంటున్నారు.ఇలా విద్యార్థిని కొట్టకూడదనితల్లిదండ్రులుకోరుకుంటున్నారు.

## అర్ధాంతరంగా వదిలేసిన సైడ్ కాలువలు



నల్లబెల్లి, జులై 26, తరంగాలు:
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నందిగామ గ్రామంలో దళితవాడలో రోడ్డు వెంబడి నీరు నిల్వ ఉంటున్నాయని కార్యదర్శి సైడ్ కాలువలు తీయడం ప్రారంభించి అర్ధంతరంగా మధ్యలో వదిలేయడం జరిగింది. ఇలా అర్ధాంతరంగా వదిలి వేయడం వల్ల వరద మొత్తం ఒక్కసారిగా బోరు బావి పక్కనుండి వెళ్తుంది వరద అధిక మొత్తం లో వస్తే బోరుబావి లోపలికి వరద వెళ్లి కురుక పోయే ప్రమాదం ఉంది. అసలే వర్షాకాలం కాలువల్లో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు విపరీతమై మలేరియా డెంగ్యూ లాంటి వ్యాధులకు దారితీస్తుంది. కాలువలు పూర్తిస్థాయిలో తీసి నీరు నిలువ ఉండకుండా చూడాలని గ్రామస్తులు,కాలనీ వాసులు కోరుకుంటున్నారు.

# ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు..






మహబూబాబాద్ ప్రతినిధి కేసముద్రం ,జూలై 26 (తరంగాలు)
మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదేశాల మేరకు శనివారం కేసముద్రం మండలంలోని పలు ఎరువుల దుకాణాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఆగ్రో రైతు సేవ కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి బి ,వెంకన్న, విస్తరణ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు పలు దుకాణాలలో తనిఖీల్లో యూరియా నిలువలు, లైసెన్స్, పిఓ ఎస్ మిషన్ బ్యాలెన్స్, స్టాక్ బోర్డ్, స్టాక్ రిజిస్టర్ , గోదాముల నిల్వలు తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న మాట్లాడుతూ.. కేసముద్రం మండలంలోని ఎరువుల డీలర్లు స్టాక్ బోర్డు, గోదాం బ్యాలెన్స్, స్టాక్ రిజిస్టర్ మిషన్సమానంగాఉండేటట్లుగా ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఎరువుల డీలర్లు ప్రతి రైతుకు విధిగా బిల్లులు ఇవ్వాలని బిల్లుల మీద సంతకాలు తీసుకోవాలని ఎవరైనా డీలర్లు బ్లాక్ మార్కెటింగ్ పాల్పడిన అధిక ధరలు విక్రయించిన నిత్యవసర వస్తువుల చట్టం 1955 ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .రైతులు ఆధార్ కార్డు ,పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ తీసుకెళ్లి యూరియా ఇతర ఎరువులను కొనుగోలు చేయాలని, నానో యూరియా వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని అది కూా గ్రాన్యులర్ యూరియా వలె పనిచేస్తుందని, కేసముద్రం మండలంలో యూరియా నిల్వలు 389 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని 1) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవ కేంద్రాల వద్ద 210 మెట్రిక్ టన్నులు,2) ప్రైవేట్ ఫెర్టిలైజర్, సీడ్స్ దుకాణాల వద్ద 179 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దని విడుదలవారీగా మండలానికి యూరియా వస్తుందని రైతులు పత్తి, మొక్కజొన్న ఇతర పంటలకు మోతాదులో మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎరువుల షాపుల డీలర్లు, నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

## - జడ్పీ సీఈఓ దీక్షా రైనా-ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులపై ఆగ్రహం.





పాలేరు ఆర్సీ,26 జులై ( తరంగాలు) : వర్షాలు విపరీతంగా కురుస్తున్న నేపథ్యంలో సంక్రమించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జడ్పీ సీఈవో దీక్షా రైనా అన్నారు. కూసుమంచి మండలంలోని పాలేరు, నాయకన్ గూడెం, జీళ్లచెరువు, మల్లేపల్లి గ్రామాల్లో ఆమె పర్యటించి ఆరోగ్య కేంద్రాన్ని, ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధులు ప్రజలకి ప్రబలకుండా గ్రామాల్లో డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నిత్యం గ్రామాల్లో బ్లీచింగ్ చల్లడంతో పాటుగా దోమల నివారణకు టీమోపాస్ ను పిచికారీ చేయాలని సూచించారు. డ్రై డే కార్యక్రమాలు నిర్వహించడంతో పాటుగా దోమల బారిన పడకుండా దోమల తెరలు వాడేలా ప్రజలకి అవగాహన కల్పించాలని కోరారు. అదే విధంగా ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రం చేస్తూ విధిగా పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని కార్యదర్శులకు సూచించారు. పాలేరు బస్టాండ్ ను సందర్శించి ఆవరణలో ఉన్న రోడ్ సమస్య గురుంచి ఖమ్మం బస్ డిపో మేనేజర్ తో చరవాణిలో మాట్లాడారు. నాయకన్ గూడెం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి, ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు విష జ్వరాలు వ్యాపించకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

**పాఠశాలకు తాళం వేయడంపై ఆగ్రహం..**

ఈ నెల 23 న నాయకన్ గూడెం ప్రాథమిక పాఠశాలకి మధ్యాహ్న సమయానికే తాళం వేసి ఇంటి బాట పట్టిన విషయం పై సీఈఓ దీక్షా రైనా వివరాలు ఆరా తీశారు. పాఠశాలను సందర్శించి, పలు రికార్డులను పరిశీలించారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు డుమ్మా కొట్టిన ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ లీవు పేరుతో విధులకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయుల వివరాలు, సంబంధిత పత్రాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకన్ గూడెం నుండి జీళ్ళచెరువు, కూసుమంచి నుండి మల్లేపల్లి వరకు వనమహోత్సవంలో మొక్కలు నాటబోయే పని ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపీడీఓ రామచందర్ రావు, మండల వైద్యాధికారి సాయికుమార్, ఎంఈఓ రాయల వీరస్వామి, ఏపీఓ అప్పారావు, కార్యదర్శులు రాజేష్, ఉపేందర్, హరీష్, రవి శంకర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేజీబీవీ, మోడల్ స్కూల్ లను అకస్మిక తనిఖీ

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో





మహబూబాబాద్,ప్రతినిధి, జులై. 26,(తరంగాలు)
హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ల పై సంబంధిత సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అన్నారు,శనివారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా హెల్త్ ప్రొఫైల్ మైంటైన్ చేయాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కేంద్రాలలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్యులు నిత్యంప్రజలకుఅం దుబాటులో ఉండాలని, ఆయన ఆదేశించారు,కేజీబీవీ,తెలంగాణ మోడల్ స్కూల్లలో తరగతి గదులను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న డిజిటల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా జరుగుతున్న క్లాసులను స్వయంగా పరిశీలించారు, విద్యార్థుల యొక్క విద్యాసామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు,తెలంగాణ ప్రభుత్వం విద్య వైద్యం న్యూట్రిషన్ సానిటేషన్ లపై ప్రత్యేక చర్యలు కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు, పిల్లలకు నాణ్యమైన రుచికరమైన డైట్ మెనూ ప్రకారం భోజనంఅందించాలని, సూచించారు.తరగతి గదులు, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, తదితర ప్రదేశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు, ఆరోగ్య, మానసిక స్థితిగతులను గమనిస్తూ ఉండాలని సూచించారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన పరిశుభ్రత పాటిస్తూ ఆహారం సిద్ధం చేయాలని ఆయన తెలిపారు,పిల్లలకు విద్యతోపాటు క్రీడల్లో శిక్షణ ఇవ్వాలని మానసిక వికాసం కోసం పోటీ పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో అదన కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సంబంధిత విద్యా సంస్థల సిబ్బంది ఉన్నారు.

# మృతుల కుటుంబాలకు సహాయాలుచేస్తూ ఆదర్శంగానిలుస్తున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్





కర్తాల్.జూలై 26 మన వార్త ప్రతినిధి కడ్తాల్ మండలం చల్లపల్లి గ్రామానికి చెందిన పెద్దమౌని రాములయ్య ఉదయం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శనివారం ఉదయాన్నే స్థానిక నాయకులతో కలిసి రాములయ్య కుటుంబ సభ్యులను పమర్శించారు. అనంతరం యాదయ్య కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా,చలంపల్లి గ్రామ యువ నాయకుడు శివ యాదవ్ 4500 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమేష్ కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ చల్లంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్. శివ యాదవ్. శ్రీశైలం యాదవ్. సాయిలు. ప్రభాకర్. రామకృష్ణ. నవీన్. శ్రీశైలం.కాళిదాసు.శివ. నాయకులు తదితరులు పాల్గొన్నారు

# టూవీలరన్‌ను ఢీకొన్న ట్యాంకర్

## తండ్రీ కూతుళ్ల దుర్మరణం

రంగరెడ్డి,జూలై24రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న తండ్రి, కుమార్తె మృతి చెందారు. సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్‌కు చెందిన మచ్చేందర్.. శంషాబాద్ వర్ధమాన్ కళాశాలలో బీటెక్ చదువుతున్న తన కుమార్తె మైత్రిని కాలేజీకి పంపించేందుకు బైక్‌పై బస్టాప్‌కు బయలుదేరారు. షాద్‌నగర్ చౌరస్తా వద్దకు రాగానే వీరి ద్విచక్రవాహనాన్ని ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. మచ్చేందర్ ఘటనాస్థలిలోనే మృతి చెందగా, మైత్రికి తీవ్రగాయాలై లారీ టైర్ల మధ్యలో ఇరుక్కు పోయింది. కాపాడండి అంటూ మైత్రి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి. ప్రమాదం జరిగిన వెంటనే అతి కష్టమ్మీద తన మొబైల్‌ను సమీపంలో ఉన్న ఓ వ్యక్తికి ఇచ్చి కుటుంబ సభ్యులకు ఫోన్ చేయాలని ప్రాథేయపడటం అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. అదే సమయంలో స్నేహితురాలి నుంచి మైత్రికి ఫోన్లు రావడంతో.. స్థానికులు ప్రమాదం విషయం చెప్పి ఆమె బంధువులకు సమాచారం అందేలా చేశారు. కాసేపటికి మైత్రి కూడా కన్నుమూసిందని సీఐ తెలిపారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## డిజిపి ముందు పలువురు మావోల లొంగుబాటు

విజయవాడ,జూలై24 పలువురు మావోయిస్టులు శనివారం ఉదయం ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఎదుట లొంగిపోయారు. వారి వివరాలను డీజీపీ మీడియాకు వివరించారు. లొంగిపోయిన వారిలో రామకృష్ణ, అరుణ ఉన్నారని పేర్కొన్నారు. ఏవోబీ పరిధిలో భారీ డంప్‌ను స్వాధీనం చేసుకున్నట్టు- డీజీపీ తెలిపారు. ఏకే 47, హ్యాండ్ గ్రనేడ్లు, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్న వాటిలో ఉన్నాయన్నారు. మావోయిస్టులకదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం అందుకుని జాయింట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి చెందిన దాదాపు 21 మంది ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్ వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టు సభ్యులుగా పనిచేస్తున్నారని చెప్పారు.

మావోయిస్టులంతా జనజీవన స్రవంతిలోకి వచ్చి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

# సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు



హైదరాబాద్,జులై 26 సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను బీఆర్ఎస్ నాయకుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. రాజేంద్ర నగర్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి.. కౌశిక్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కౌశిక్‌రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని రాజేంద్రనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యేపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు- రాజేంద్రనగర్ పోలీసులు తెలిపారు. సిఎంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో కౌశిక్‌రెడ్డి నివాసానికి ఆయన మద్దతుదారులు, బిఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు. కొండాపూర్‌లోని కొల్లా లగ్జరీస్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసం ఉండగా, ఆయన ఇంటిపై ఏ క్షణమైన దాడి జరిగే అవకాశం ఉందనే సమాచారంతో పోలీసులు భారీగా మోహరించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి చేస్తే అడ్డుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని బిఆర్ఎస్ కార్యకర్తలు తెలిపారు.

# బీహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం

పాట్నా,జూలై26 అర్హులైన పాత్రికేయులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.6,000 నెలసరి పెన్షన్‌ను రూ.15,000కు పెంచుతున్నట్టు సిఎం నితీశ్ కుమార్ ప్రకటించారు. ఈ స్కీమ్ కింద పెన్షన్ అందుకుంటున్న పాత్రికేయుడు ఎవరైనా మరణిస్తే ఆయన భార్యకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3,000 నెలవారీ పెన్షన్‌ను రూ.10,000కు పెంచినట్టు- తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ప్రజాస్వామానికి నాలుగో మూలస్తంభం పాత్రికేయులను, సామాజిక అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని నితీష్ ఈ సందర్భంగా అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరుగనున్న నేపథ్యంలో నితీష్ తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, వితంతు మహిళలకు ఇస్తున్న నెలవారీ పెన్షన్లను రూ.400 నుంచి రూ.1,100కు పెంచినట్టు కూడా నితీష్ శనివారంనాడు ప్రకటించారు. 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని చెప్పారు. అయితే జూలై బిల్లు నుంచే వినియోగదారులు లబ్ధి పొందుతారని వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో కోటి ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఎం ఇటీ-వల ప్రకటించారు

# మైనర్ బాలిక హత్య కేసు

## ముమ్మరంగా దర్యాప్తు :డిఐజి కోయ ప్రవీణ్

కడప,జూలై24:మైనర్ బాలిక హత్య కేసు విచారణ కొనసాగుతుందని డిఐజి కోయ ప్రవీణ్ తెలిపారు. శనివారం కడపలో ఆయన మీడియాతో మాట్లాడారు. సెల్ టవర్ ఆధారంగా 350 మందిని గుర్తించామని తెలిపారు. అదే రోజు పక్కనే ఉన్న గ్రామంలో ఒక జాతర జరిగిందని చెప్పారు. రెండు సెల్ టవర్లు ఒకే ప్రాంతంలో ఉండడంతో ఆ ప్రాంతంలో ఉన్న 300 మందిని విచారించామని పేర్కొన్నారు. మిగిలిన 50 మందిని విచారించాల్సి ఉందన్నారు. దర్యాప్తులో వేగం పెంచుతామని తెలిపారు.

పది రోజులుగా 10 మంది అధికారులు అదే కేసుపై సీరియస్‌గా దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. గండికోట ప్రాంతంలో మైనర్ పిల్లలకు గదులు ఇవ్వకుండా స్ట్రిక్ట్‌గ్రా చెప్పామని పేర్కొన్నారు. టూరిస్ట్ ఔట్ పోస్ట్‌లో తనిఖీలు ప్రతిరోజు ఉంటాయని తెలిపారు. మైనర్లు ఒంటరిగా గండికోట ప్రాంతానికి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. కుటు-ంబ సభ్యుల పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలో విచారణ సాగుతుందన్నారు. మైనర్ బాలిక కేస్ దర్యాప్తు దశలో ఏమీ చెప్పలేమని తెలిపారు.

# బీహార్‌లో మరో దారుణ ఘటన

పాట్నా,జూలై24 అసెంబ్లీ ఎన్నికల ముందు బీహార్‌లో మరో దారుణం వెలుగు చూసింది. ఈ మధ్య వరుస హత్యలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. తాజాగా అంబులెన్స్‌లో ఓ యువతిపై ఇద్దరు సామూహిక అత్యాచారానికి పాల్పడడం తీవ్ర కలకలం రేపుతోంది. బీహార్‌లోని బోధ్‌గయ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జూలై 24న బీఎంపీ-3 పరేడ్ గ్రౌండ్‌లో హోంగార్డు నియామకాలు జరిగాయి.. రేసులో పాల్గొన్న ఒక యువతి స్పృహ కోల్పోయింది. అక్కడే ఉన్న అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. అయితే ఇదే అదనుగా భావించిన అంబులెన్స్ డ్రైవర్, టెక్నీషియన్.. నిస్సహాయ స్థితిలో ఉన్న ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అయితే జరిగిన ఘోరాన్ని బాధితురాలు పోలీసులకు తెలిపింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు విఆరణ చేపట్టారు.

# లిక్కర్ కేసులో అవినీతిపరులకు శిక్ష తప్పదు

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

అంబేద్కర్ కోనసీమ,జూలై26:ప్రజాస్వామ్యంలో తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదని ఏపీ రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. తప్పుచేసి తప్పించుకుందామంటే కుదరదని అన్నారు. గత పాలకులు మద్యంలో రూ.4 వేల కోట్లు- అవినీతి చేసి జైలుపాలయ్యారని ఎద్దేవా చేశారు. మద్యం కేసులో నిజాలు బయటకు వస్తున్నాయని, వైకాపా నేతల బండారం బయటపడుతోందన్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా

అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఆయా గ్రామాల్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైకాపా హయాంలో తెదేపా నాయకులు, కార్యకర్తలపై పెట్టిన కేసులపై విచారణ జరిపించి న్యాయం చేస్తామన్నారు.

## డిఎ శివకుమార్, సిద్దరామయ్యల

# మధ్య తీవ్ర విభేదాలు

**- ఢిల్లీలో ఇరు నేతల అధికారులు బాహాబాహీ**

**-ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**



న్యూఢిల్లీ,జూలై24 'సీఎం మార్పు' అంశంపై కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ అనూహ్య ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని సిద్ధరామయ్య చెబుతున్నా.. తన చేతుల్లో ఏమీ లేదని డీకే శివకుమార్ అంటున్నా సీఎం పీఠం విషయంలో సిద్ధూ, డీకే వర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో మరో కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇటీవల దిల్లీలోని కర్ణాటక భవన్‌లో కర్ణాటక సీఎం, డిప్యూటీ- సీఎంల ప్రత్యేక అధికారులు పరస్పరం దాడి చేసుకున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో కర్ణాటక ప్రభుత్వంలో లుకలుకలు మరోసారి బయటపడ్డాయి. పార్టీ వర్గాల ప్రకారం.. సిద్ధరామయ్య వద్ద ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న మోహన్‌కుమార్ అనే అధికారి తనను షూతో కొట్టినట్లు- శివకుమార్ వద్ద పనిచేసే ప్రత్యేక అధికారి ఆంజనేయ ఆరోపించారు. షూతో కొట్టి పార్టీ నేతల ముందు తన గౌరవానికి భంగం కలిగించి నందువల్ల.. అతడిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా మోహన్‌కుమార్‌కు పలువురు ఉన్నతాధికారులతో దురుసుగా ప్రవర్తించిన చరిత్ర ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని రెసిడెంట్ కమిషనర్ ఇమ్‌కోంగ్ల జమీర్ తెలిపారు.

ఆంజనేయ తనతో దురుసుగా ప్రవర్తించినట్లు- సీఎం ప్రత్యేక అధికారి మోహన్‌కుమార్ ఆరోపించారు. ఆయనే తన ఛాంబర్‌లోకి వచ్చి బెదిరింపులకు పాల్పడ్డాడని తెలిపారు. అయితే ఈ ఘర్షణకు సంబంధించిన సీసీటీ-వీ ఫుటేజీని కార్యాలయంలోని అవుట్ సోర్సింగ్ సిబ్బంది తొలగించినట్లు- తెలుస్తోంది. ఈ విషయంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను అడుగగా ఇరువురు అధికారుల మధ్య జరిగిన ఘర్షణ విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. అసలు ఏం జరిగిందో పూర్తి వివరాలు తెలుసుకున్నాక దీనిపై మాట్లాడతానని పేర్కొంటూ సమాధానం దాటవేశారు. అయితే పదోన్నతులు, పోస్టింగ్‌ల విషయంలో ఇరువురు అధికారుల మధ్య పలుమార్లు విభేదాలు తలెత్తినట్లు- పార్టీ వర్గాలు పేర్కొంటు-న్నాయి. రాష్ట్రంలో సీఎం మార్పు వార్తల వేళ ఈ ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

తరంగాలు
ఆదివారం 27-7 -2025

# సంపాదకీయం

## భాగ్యనగర సౌభాగ్యం నిలిపేదెలా?!

చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లు వరదలను తలపిస్తున్నాయి. మామూలు రోజుల్లో ట్రాఫిక్ చిర్రెత్తు కొచ్చేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారుతోంది. వర్షాం వస్తే నరకం కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లుగా డ్రైనేజీని ఆధునీకరించడం లేదు. అలాగే వానవస్తే నీరు పోయేలా చేయడం లేదు. వేలకోట్ల ఆదాయం వస్తున్నా నగరం అభివృద్ది విషయంలో పాలకులు శ్రద్ద వహించడం లేదు. కెసిఆర్ హైదరాబాద్ గురించి కాకమ్మ కబుర్లు ఎన్నో చెప్పారు. హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లలా తయారు చేస్తానని ప్రగల్భాలు పలికారు. దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. అయినా ఎలాంటి పురోగతి కానరావడం లేదు. ప్రలను బుజ్జగించే పనులు తప్ప కఠినంగా నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఫ్రీ రోడ్లను అభివృద్ది చేయడం లేదు. హైదరాబాద్ సమగ్రాభివృద్దికి ప్రణాళికలు సిద్దం కావాలి. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు,దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. వీటి గురించి ఏ పార్టీ వారు కూడా మాట్లాడడం లేదు. మత కట్టడాలను తొలగించడం పాపమనా లేక, పార్టీలకు భయపడో కానీ వాటి జోలికి వెళ్లడం లేదు. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణ, విస్తరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. హైడ్రా కొంతమేర కూల్చివేతలు చేపట్టడం ఆహ్వానించదగ్గదే. అయితే నాలాల ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి నుంచి బయటపడేలా ప్రణాళికలు సిద్దం చూసుకోవాలి. హైదరాబాద్ రూపు రేఖలు మారబోతున్నాయన్న విశ్వాసం ప్రజల్లో కలగాలి. ప్రజలను కూడా ఇందులో బాధ్యులను, భాగస్వాములను చేయాలి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ది చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం కాకుండా ప్రణాళికలు సిద్దం చేయాలి. నగరంలో పారిశుద్ధ్య, మురుగు నీటి, తాగునీటి సమస్యలు గత కొన్నేళ్ళుగా నిర్లక్ష్యానికి గురైనట్లు ఎవరైనా అంగీకరించాల్సిందే. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడం కలసి వస్తోంది. అలాగే అన్యాక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్దతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చేస్తామని సిఎం రేవంత్ పదేపదే ప్రకటించారు. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించు కుంటాయి. ఇకపోతే జిహెచ్‌ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణ సాకారమయితే మరింత సౌకర్యంగా ఉంటుంది. పాత నగరానికి మెట్రో విస్తరణ, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వంటివన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్ఓ, వీఆర్ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్టయ్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటు అందించాలి. జీహెచ్‌ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్‌ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి వచ్చాయి.

చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే.

# భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

- భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేలా వ్యూహం
- దళాలతో కలిపి ప్రత్యేంగా రుద్ర విభాగం
- సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి




న్యూఢిల్లీ,జూలై26 పాక్‌తో యుద్ధం, చైనాతో సరిహద్దు వివాదాల నేపథ్యంలో భారత సైన్యం ఎప్పటికప్పుడు వ్యూహాలను మారుస్తూ బలోపేతం అవుతోంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాల సత్తా చాటాయి. అయితే దీనిని మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో శత్రుమూకల ఆట కట్టించేలా భారత సైన్యంలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. భవిష్యత్తు ముప్పును ఎదుర్కొనేలా 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్'ను ఏర్పాటుచేసినట్లు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దీనికి 'రుద్ర' అని పేరు పెట్టినట్లు తెలిపారు. శనివారం 'కార్గిల్ విజయ్ దివస్ ' సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుద్ర ఏర్పాటును ప్రస్తావించారు. భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోవడంతో పాటు- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు- జనరల్ ద్వివేది వెల్లడించారు. పదాతిదళం, యాంత్రిక పదాతిదళం, సాయుధ యూనిట్లు- ఫిరంగిదళం, ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వ్యవస్థలు వంటి వ్యవస్థలతో కూడిన దళం ఇదని వెల్లడించారు. అన్ని దళాలకు ఇందులో భాగస్వామ్యం ఉంటుంది. సరిహద్దులోని శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేందుకు భైరవ్ అనే లైట్ కమాండో బెటాలియన్ యూనిట్లను కూడా ఏర్పాటు-చేసినట్లు- తెలిపారు. కాగా.. ఇప్పటికే రెండు పదాతిదళ బ్రిగేడ్‌లు రుద్రలో భాగమైనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలచివేసిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదాన్ని సహించేది లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చామన్నారు. దేశ ప్రజల విశ్వాసం, ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా ఇది సాధ్యమైందన్నారు. మన ఐక్యత, సార్వభౌమత్వాన్ని సవాలు చేయడంతో పాటు- ప్రజలకు హాని చేయాలని చూసేవారికి ఇది సరైన సమాధానం చెప్పిందన్నారు. పాక్‌లోని ఉగ్రమూకల సదుపాయాలను నేలమట్టం చేయడంతో పాటు- ఆ దేశ దుందుడుకు చర్యలను కూడా అరికట్టావన్నారు. భారత్ నిర్ణయాత్మకమైన విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించింది. ఆ వీడియోను వాయుసేన తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అమరవీరుల ధైర్యం, త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొంది. 1999 మే-జులై మధ్య భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగిన విషయం తెలిసిందే.

ముజాహిదీన్ల ముసుగులో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన శత్రు సైన్యాలు కార్గిల్‌లో ఖాళీగా ఉన్న కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి. వీరి ఆక్రమణను తెలుసుకున్న భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించి.. ఎదురుదాడి చేసి స్థావరాలను తిరిగి సొంతం చేసుకుంది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటూ అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు.

# అత్యంత విశ్వసనీయ నేతగా మోడీ

## గ్లోబర్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్

న్యూఢిల్లీ,జూలై26ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు- ప్రపంచ వ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమ స్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. 2022 సర్వేలో కూడా 13 ప్రపంచం నేతల్లో జనాదరణ పరంగా ప్రధాని టాప్‌లో నిలిచారు. ఇక 2023 నాటి సర్వేలో ఆయన అప్రూవల్ రేటింగ్స్ 76 శాతానికి ఎగబాకాయి. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సర్వేలో విశ్వసనీయత రేటింగ్స్ గరిష్ఠంగా 78 శాతాన్ని తాకాయి. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. ఆ తరువాతి



స్థానాల్లో అర్జెరటీ-నా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. ఇక ఈ జాబితాలో 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

## జూదంతో సర్వ నాశనం!

తిరుమల,జూలై26 చెడు వ్యసనాలను, దురాచారాలను ఏ సందర్భంలోనూ ఎవరూ ప్రోత్సహించ కూడదు. జూదం, వేట, స్త్రీ, మద్యపానం, దేశదిమ్మరితనం, నిద్ర... ఈ వ్యసనాలు కలిగిన ప్రభువులు శీఘ్రంగా వినాశనం చెందుతారని చాణక్యుడి సూక్తి. నిజానికి ఏ వ్యసనమైనా మనిషికి మేలు చేయదు. మనిషిలోని చెడుగుణాలు ఎప్పుడూ అతడి పతనానికే దారితీస్తాయి. ఋగ్వేదంలో ఎన్నో సూక్తులు ఉన్నాయి. వాటిలో అక్షసూక్తం అని ఒకటుంది. దాంట్లో జూదగాణ్ని ఉద్దేశించి వేదం 'ఓ జూదరీ, నీకు విలువ ఉండదు... నీ జూదం కారణంగా నీ సంతానానికి గౌరవం ఉండదు. నీకు బంగారం కూడా ఇనుప వస్తువులా కనిపిస్తుంది. జూదం కారణంగా మొత్తం కుటుంబాన్ని నాశనం చేసుకున్న నిన్ను బంధువులు, స్నేహితులు... అందరూ సంతలో అమ్మకానికి పెట్టిన బక్కచిక్కిన ముసలి గుర్రంలాగా చూస్తూ నవ్వుకుంటారు తప్ప- ఒక్కరూ సహాయం చేయడానికి ముందుకు రారు. మానుకో ఆ వ్యసనాన్ని, కాపాడుకో కుటుంబాన్ని' అంటుంది. ఎంత మంచిమాట అది! మద్యపాన సేవనం ప్రమాదం, అనారోగ్య హేతువే కాదు సంఘంలో పరువు ప్రతిష్ఠలను సైతం అది దిగజారుస్తుంది.

# కార్గిల్ యుద్ధ వీరుల సంస్మరణ

## నివాళి అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని

న్యూఢిల్లీ,జూలై26:కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ.. అమర జవాన్లకు నివాళులు అర్పించారు. నాటి యుద్ధంలో పాక్‌పై విజయం కోసం జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతితో పాటు- త్రివిధ దళాధిపతులు కూడా అమర జవాన్‌లకు నివాళులు అర్పించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్‌లకు తాను నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సడలని పట్టు-దలకు ఈ రోజు చిహ్నమని వ్యాఖ్యానించారు. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత మాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వంగా తలెత్తుకునేలా జవాన్‌లు తమ జీవితాలను అంకితం చేశారని వ్యాఖ్యానించారు.1999లో పాక్‌పై యుద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 1999



మేలో పాక్ సైనికులు ఉగ్రవాదుల వేషాల్లో భారత్‌లోకి చొరబడ్డారు. కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. పాక్ ఆట కట్టించేందుకు భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించింది. కఠిన వాతావరణ పరిస్థితులకు ఎదురు నిలిచిన భారత జవాన్లు అద్భుత పోరాట పటిమతో పాక్ సైనికులను తరిమి కొట్టి భారత్ భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రెండు నెలల పాటు- ఈ ఆపరేషన్ సాగింది. విజయం సాధించామని భారత్ జులై 26న అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ ఆపరేషన్ సందర్భంగా 527 మంది సైనికులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు.




## యులిప్ ప్లాన్ గురించి విన్నారా?




మనలో చాలామందికి పెట్టుబడి, బీమా వంటి విషయం అంతగా అర్థం కావు. అయితే, ఈ రెండు ప్రయోజనాలను ఒకే పథకం ద్వారా పొందేందుకు ఒక మంచి పాలసీ ఉంది. అదే యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌మనలో చాలామందికి పెట్టుబడి, బీమా వంటి విషయం అంతగా అర్థం కావు. అందుకే ఎందులో పొదుపు చేయాలి? ఏ ఇన్సూరెన్స్ ప్లాన్ మంచిది? అనే ప్రశ్నలు తలెత్తుతుంటాయి. అలాగే మార్కెట్లో ఎన్ని రకాల పాలసీలు ఉన్నాయో సరిగా అవగాహన ఉండదు. అయితే, రిస్క్ లేకుండా ఇన్వెస్ట్‌మెంట్, ఇన్సూరెన్స్ ప్రయోజనాలు ఒకే పథకం ద్వారా పొందవచ్చని మీకు తెలుసా?ఈ రెండు ప్రయోజనాలను అందిస్తున్న ఆ పాలసీ పేరే యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్ మరి, ఈ స్కీం ద్వారా ఏఏ ప్రయోజనాలు ఉంటాయో.. తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో చూద్దాం.

యులిప్ ద్వారా మీరు స్టాక్ మార్కెట్ లేదా డెట్ ఫండ్లలో పెట్టుబడి పెడతారు. మీకు బీమా కవరేజ్ కూడా లభిస్తుంది. కానీ ప్రతి పెట్టుబడి లాగే దీనికి స్వంత ప్రయోజనాలు ఉంటాయి. అలాగే కొన్ని జాగ్రత్తలు కూడా అవసరం.

రెండింటి ప్రయోజనాలను అందించే జీవిత బీమా పాలసీ. ఇది (భారత బీమా నియంత్రణ అభివృద్ధి ప్రాధికార సంస్థ) ద్వారా నియంత్రించబడుతుంది.

# ట్రావెల్ క్రెడిట్ కార్డ్స్, వాటి ఉపయోగాలు

## ట్రావెల్ క్రెడిట్ కార్డుల ఉపయోగాలు- రివార్డ్ పాయింట్లు/ఎయిర్ మైల్స్

ట్రావెల్ కార్డులు ప్రయాణానికి సంబంధించిన ప్రతీ ఖర్చుపై ముఖ్యంగా విమాన టికెట్లు, హోటల్ బుకింగ్‌లు, డైనింగ్ వంటి ట్రావెల్ సంబంధిత ఖర్చులపై రివార్డ్ పాయింట్లు లేదా ఎయిర్ మైల్స్‌ను అందిస్తాయి. ఉదాహరణకు, కార్డ్ ట్రావెల్ ఖర్చులపై 10%ళ% పాయింట్లను అందిస్తుంది. ఇవి విమాన టికెట్లు లేదా హోటల్ బుకింగ్‌ల కోసం రిడీమ్ చేసుకోవచ్చు.




**ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్:**
దేశీయ, అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ లాంజ్‌లకు ఉచిత యాక్సెస్ అందిస్తాయి. ఉదాహరణకు %ూఇఅం దీఖఅని ూఋూూ% కార్డ్ సంవత్సరానికి 12 అంతర్జాతీయ, 18 దేశీయ లాంజ్ సందర్శనలను ఉచితంగా అందిస్తుంది.

**ఫారెక్స్ మార్కప్ ఫీజు తగ్గింపు:**
అంతర్జాతీయ లావాదేవీలపై సాధారణంగా 2 నుంచి 3.5 శాతం ఫారెక్స్ మార్కప్ ఫీజు వసూలు చేస్తారు. అయితే, కొన్ని కార్డులు ఉదాహరణకు %=దీూ ఔశీతీశ్రీఎ ఋఋఋతీఅ%, 0 శాతం మార్కప్ ఫీజును అందిస్తుంది. ఇది విదేశీ ప్రయాణాల్లో ఖర్చులను తగ్గిస్తుంది.

**ట్రావెల్ ఇన్సూరెన్స్:**
లగేజ్ నష్టపోయినా లేదా ట్రిప్ రద్దు, వైద్య అత్యవసర పరిస్థితుల కోసం ఇన్సూరెన్స్ కవరేజ్ అందిస్తాయి. కార్డ్ రూ.కోటి వరకూ ఎయిర్ యాక్సిడెంట్ కవరేజ్‌ను అందిస్తుంది.

**డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్:**
మేక్ మై ట్రిప్ యాత్రా ఈజ్ మై ట్రిప్ వంటి ట్రావెల్ ప్లాట్‌ఫామ్‌లలో డిస్కౌంట్లు లేదా క్యాష్‌బ్యాక్ వస్తుంటాయి. ఉదాహరణకు కార్డ్ బుకింగ్‌లపై 10 నుంచి 20 శాతం డిస్కౌంట్‌ను అందిస్తుంది.

**కో-బ్రాండెడ్ ప్రయోజనాలు:**
ఎయిర్ ఇండియా ఎమిరేట్స్ వంటి ఎయిర్‌లైన్స్ లేదా మేక్ మై ట్రిప్ వంటి ట్రావెల్ ప్లాట్‌ఫామ్‌లతో కో-బ్రాండెడ్ కార్డులు అధిక రివార్డ్‌లు, ప్రత్యేక ఆఫర్‌లను అందిస్తాయి.

**ఇతర ప్రయోజనాలు:**
ఉచిత హోటల్ స్టే, గోల్ఫ్ రౌండ్స్, డైనింగ్ డిస్కౌంట్లు, ఫ్యూయల్ సర్ఛార్జ్ వైవర్‌లు వంటివి అందిస్తాయి. కార్డ్ ఉచిత హోటల్ నైట్ అవార్డ్‌ను అందిస్తుంది.

వివిధ రకాల ట్రావెల్ క్రెడిట్ కార్డులు :
డైనర్స్ క్లబ్ ప్రివిలేజ్ యాక్సిస్ బ్యాంక్ అట్లాస్ ఆర్బీఎల్ వరల్డ్ సఫారీ బ్యాంక్ మేక్‌మై ట్రిప్ క్రెడిట్ కార్డ్ అమెరికన్ ఎక్స్‌ప్రెస్ ప్లాటినం ట్రావెల్(వంటివి పలు రకాల ట్రావెల్ బెనిఫిట్స్ అందిస్తున్నాయి.

## మందార పువ్వుల టీ రోజూ తాగితే ఇన్ని లాభాలు ఉన్నాయా..?



మందార పువ్వులను చాలా మంది దేవుడి పూజ కోసం వినియోగిస్తారు. లేదా ఆ పువ్వులతో ఇంట్లో అలంరరణలు చేస్తారు. అయితే ఆయుర్వేద పరంగా మందార పువ్వులతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ పువ్వుల్లో ఉండే పోషకాలు మనకు కలిగే పలు వ్యాధులను నయం చేస్తాయని అంటున్నారు. మందార పువ్వుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రోగాలను తగ్గిస్తాయి. మందార పువ్వుల టీ పొడి మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీంతో టీ తయారు చేసుకుని తాగితే అనేక లాభాలు ఉంటాయి. ఈ పువ్వుల టీలో ఆంథో సయనిన్స్, పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి రక్త నాళాలను వెడల్పుగా చేస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**
మందార పువ్వుల టీని రోజూ సేవిస్తుంటే బీపీ నియంత్రణలో ఉంటుంది. దీంతోపాటు గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పువ్వుల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్, విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. అందువల్ల ఈ పువ్వులతో తయారు చేసిన టీ ని సేవిస్తుంటే శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలోని వాపులు తగ్గుతాయి. తీవ్రమైన, ప్రాణాంతకమైన వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పువ్వుల్లో ఉండే సమ్మేళనాలు మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది.

**లివర్ పనితీరుకు..**
మందార పువ్వులు లివర్ ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ పువ్వుల టీని సేవిస్తుంటే లివర్‌లో ఉండే కొవ్వు కరుగుతుంది. లివర్‌లోని టాక్సిన్లు బయటకు వెళ్లిపోతాయి. ఫ్యాటీ లివర్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఆ వ్యాధి నుంచి త్వరగా కోలుకుంటారు. లివర్ డ్యామేజ్ అవకుండా ఉంటుంది. అధిక బరువును తగ్గించేందుకు కూడా ఈ టీ ఎంతో మేలు చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు మందార పువ్వుల టీని రోజూ తాగుతుండాలి. దీని వల్ల శరీరంలో కొవ్వు చేరకుండా ఉంటుంది. ఫలితంగా బరువు తగ్గుతారు. ఈ టీలో డైయురెటిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల శరీరంలో అధికంగా ఉండే నీరు బయటకు పోతుంది. దీంతో బరువు తగ్గుతారు.

## యాపిల్ పండ్లను మీరు ఎలా తింటున్నారు..?



రోజుకో యాపిల్ పండును తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే రాదు అన్న విషయం అందరికీ తెలిసిందే. ఎందుకంటే మన శరీరానికి అవసరం అయిన అనేక పోషకాలు యాపిల్ లో ఉంటాయి. ఈ పండ్లు మనకు సంపూర్ణ పోషణను అందిస్తాయి. దీంతో ఎలాంటి రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అందుకనే యాపిల్‌ను రోజుకు ఒకటి చొప్పున తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉండదని అందరూ చెబుతుంటారు. అయితే ఇది వాస్తవమే అయినప్పటికీ చాలా మంది యాపిల్ పండ్లపై ఉన్న తొక్క తీసేసి తింటారు. కానీ ఇలా తింటే అనేక పోషకాలను కోల్పోవాల్సి వస్తుంది. యాపిల్ పండ్ల తొక్కలో అనేక విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కనుక యాపిల్ పండ్లతో పూర్తి ప్రయోజనాలు పొందాలంటే తొక్కతో సహా తినాల్సిందే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. యాపిల్ పండ్ల తొక్కలో పండులో కన్నా విటమిన్ కె 332 శాతం అధికంగా ఉంటుంది.

**అధికంగా విటమిన్ ఎ..**
విటమిన్ కె వల్ల ఎముకలు బలంగా మారడంతోపాటు గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకడుతుంది. దీంతో తీవ్ర రక్త స్రావం జరగకుండా ఆపవచ్చు. పొట్టు తీసిన యాపిల్ కన్నా పొట్టుతో ఉన్న యాపిల్ పండులోనే విటమిన్ ఎ 142 శాతం అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. పొట్టు తీసిన యాపిల్‌తో పోలిస్తే పొట్టు ఉన్న యాపిల్‌లో విటమిన్ సి 115 శాతం అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. కొల్లాజెన్ అధికంగా ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది. అలాగే పొట్టు కలిగిన యాపిల్ లో క్యాల్షియం 20 శాతం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది.

**పొటాషియం కూడా ఎక్కువే..**
పొట్టు కలిగిన యాపిల్ లో పొటాషియం 19 శాతం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని తగ్గిస్తుంది.



గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. యాపిల్‌ను పొట్టుతో సహా తింటేనే ఫైబర్ అధికంగా లభిస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి బయట పడేస్తుంది. కనుక యాపిల్‌ను పొట్టుతో సహా తినాల్సిందే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. యాపిల్ పండ్లను తింటే ఫైబర్ అధికంగా లభించి కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి అనిపించదు. దీంతో జంక్ ఫుడ్, ఇతర ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. యాపిల్‌ను పొట్టుతో సహా తింటేనే ఈ ప్రయోజనం లభిస్తుంది.

**ఇలా చేయండి..**

యాపిల్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. క్వర్సెటిన్, కాటెకిన్, క్లోరోజెనిక్ యాసిడ్, ఫ్లేవనాయిడ్స్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు యాపిల్‌లో సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉండడంతోపాటు టైప్ 2 డయాబెటిస్ రాకుండా చూసుకోవచ్చు. అలాగే క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకోవచ్చు. దీంతో క్యాన్సర్లు రాకుండా ఉంటాయి. ఇలా యాపిల్ పండ్లను పొట్టుతో సహా తింటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే ప్రస్తుతం మనకు మార్కెట్‌లో సేంద్రీయ పద్ధతిలో పండించిన పండ్లు లభించడం లేదు. రసాయనాలు వాడి పండించిన పండ్లే అధికంగా లభిస్తున్నాయి. పైగా కొందరు వ్యాపారులు యాపిల్ పండ్లు మెరిసేలా కనిపించేందుకు వాటిపై రసాయనాలు, మైనం రాస్తున్నారు. కనుక చాలా మంది యాపిల్ పండ్లను తొక్కతో సహా తినేందుకు అంతగా ఇష్టం చూపించడం లేదు. కానీ బాగా కడిగి శుభ్రం చేస్తే యాపిల్‌ను తొక్కతో సహా తినవచ్చు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఇలా యాపిల్‌ను తొక్కతో తింటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# కింగ్‌డమ్ సెన్సార్ పూర్తి




విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కింగ్‌డమ్'. మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తోంది. సితార ఎంటర్-ట్రైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసాయి. వరుస పరాజయాల తర్వాత విజయ్ దేవరకొండ నుండి ఒక హిట్ సినిమా రాబోతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. ఈ నెల 31న వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో అడుగుపెడుతోంది కింగ్‌డమ్. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది కింగ్‌డమ్. రొటీన్ రెగ్యులర్ కథ కాకుండా ఒక డిఫ్రెంట్ కథతో వస్తున్న కింగ్‌డమ్ టీమ్ ను సినిమా వీక్షించిన సెన్సార్ సభ్యులు అభినందిచారు. ముఖ్యంగా హీరో విజయ్ దేవరకొండ నటన పట్ల సెన్సార్ సభ్యుల సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిందట. అయితే సినిమాలో కాస్త వైలెన్స్ ఎక్కువగా ఉందని, అలాగే లిప్ లాక్స్ వంటివి ఉండడంతో సెన్సార్ టీమ్ నుండి యూఎ సర్టిఫికెట్ ను జారీ చేసారు. అలాగే కొన్ని డబుల్ మీనింగ్ డైలాగ్స్ ను మ్యూట్ చేశారట. మరోవైపు కింగ్‌డమ్ -ట్రైలర్ మరికొన్ని కొన్ని గంటల్లో రిలీజ్ కాబోతుంది. -ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను తిరుపతిలో గ్రాండ్ గా నిర్వహించబోతున్నారు.

# పవన్ సార్ నన్ను నమ్మారు

నటి శృతిహాజన్ ఆసక్తికర కామెంట్స్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది శృతి హాసన్. అనతి కాలంలోనే భాషతో సంబంధం లేకుండా దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. ప్రజంట్ తెలుగు, తమిళ, హింది, ఇంగ్లీష్ ఇండస్ట్రీలలో తనదైనా మార్క్ క్రియేట్ చేసుకుంటుంది. అయితే ఇండస్ట్రీ ఏదైనప్పటికి నటీ-మణుల తొలి సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోతే, వారిపై తక్షణమే విమర్శలు మొదలవుతాయి. 'ఐరన్ లెగ్' అనే అనుచితమైన లేబుల్ వేసి, సినిమా ఫలితం వారిపై



మోపడం సాధారణమైంది.
కానీ హీరోల విషయంలో మాత్రం దాని గురించి అంతగా పట్టించుకోరు. నటీ-మణుల పట్ల ఈ వివక్షత శ్రుతి హాసన్ కూడా కెరీర్ ప్రారంభంలోనే ఎదుర్కొందట.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి, తన బిగినింగ్ జర్నీ గురించి మాట్లాడుతూ.. గత ఫలితాల్ని పక్కనపెట్టి, నాపై నమ్మకంతో 'గబ్బర్ సింగ్'లో అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్ గారికి, హరీష్ శంకర్ గారికి కృతజ్ఞతలు. నన్ను వారు నమ్మి మంచి అవకాశం ఇచ్చారు. అదృష్టవంతురాలు లేదా దురదృష్టవంతురాలు అని పిలవడం నాకు ఇష్టం ఉండదు. నేను నా పనిని ప్రేమిస్తున్నాను. నటన పట్ల నా అభిరుచి నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. బాక్సాఫీస్ వద్ద '3' మూవీ పెద్దగా ఆడకపోయినా, 'కొలవెరి డి' పాట మాత్రం ఘన విజయాన్ని సాధించింది. నేటి ఓటీటీ, పాన్ ఇండియా టెండ్‌లో ఆ సినిమా విడుదలై ఉంటే, అది పెద్ద హిట్ అయ్యేదని



నమ్ముతున్నాను' అని అన్నారు. అలాగే శ్రుతి హాసన్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న 'కూలీ' సినిమాలో ప్రీతి అనే పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే ఇందులో భాగంగా ఈ మూవీ గురించి కూడా మాట్లాడుతూ.. 'ఒక మ్యూజిక్ వీడియో పనిలో ఉన్నప్పుడు, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కథ చెప్పగా, వెంటనే స్క్రిప్ట్ నచ్చి ఒప్పుకున్నాను. ఈ సినిమాలో సీనియర్ నటు-డు సత్యరాజ్ కుమార్తెగా నటిస్తున్నాను. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన పాత్ర' అని చెప్పారు.

-----



# ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు

ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి వస్తోన్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 . మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈమూవీ షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జక్కన్న ఇంట్లో ఎంఎం కీరవాణి మూవీ ఆడియో ఆల్బమ్ కంపోజింగ్ మొదలుపెట్టాడట. ప్రస్తుతం రాజమౌళి ఫామ్‌హౌస్‌లో ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు కొనసాగుతున్నాయని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. అంతేకాదు మ్యూజిక్ ఆల్బమ్ మేకింగ్‌లో జక్కన్న కూడా భాగం కాబోతున్నాడని టాక్. మరోవైపు సుమారు 100 మంది స్టంట్‌మెన్లు భారీ యాక్షన్ సీక్వెన్స్ కోసం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో రిహార్సల్స్ సెషన్‌లో పాల్గొంటు-న్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ థ్రిల్లింగ్ సీక్వెన్స్‌ను టాంజానియాలో సాగే మేజర్ షెడ్యూల్‌లో షూట్ చేసేందుకు జక్కన్న టీ-ం రెడీగా ఉన్నట్టు- ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మొత్తానికి జక్కన్న టీ-ం క్రేజీ అప్‌డేట్‌తో మహేశ్ బాబు ఫాలోవర్లు, అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.




# ఖైదీ-2 తరవాత తలైవాతో మరో మూవీ

లోకేశ్ కనగరాజ్ మరో ప్రాజెక్ట్‌కు సిద్ధం

తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి స్పందించాడు.కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజినీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. 'కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు' అని ఆయన పేర్కొన్నారు.

# గర్ల్‌ఫ్రెండ్‌తో గడపాలన్నదే కోరిక



కింగ్డమ్ విడుదల నేపథ్యంలో విజయ్ దేవరకొండ బిజీగా ఉన్నారు. తన గర్ల్‌ఫ్రెండ్ కోసం ఎక్కువ సమయం కేటాయించాలనుందన్నారు. మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్న విజయ్ తన ఆశలన్నీ 'కింగ్డమ్' పైనే పెట్టు-కున్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో వరుస ప్రచారాల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. మానవ సంబంధాలు ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమైనవి. గత రెండేళ్లలోనే నాకు వీటి విలువ తెలిసొచ్చింది. గత రెండు, మూడేళ్లుగా నేను జీవించిన విధానం నాకే నచ్చలేదు. కుటుంబంతో కలిసి సమయాన్ని గడపలేదు. అమ్మానాన్న, స్నేహితులు, గర్ల్‌ఫ్రెండ్ ఎవరికీ సమయాన్ని కేటాయించలేదు. ఈ విషయాన్ని నాకు నేనే ఒకరోజు గ్రహించాను. అప్పటినుంచి నా పద్ధతి మార్చుకున్నాను. ఇప్పుడు నా వాళ్ల కోసం సమయాన్ని వెచ్చిస్తున్నాను. వాళ్లందరితో కలిసి విలువైన -టైమ్‌ను ఆస్వాదిస్తున్నాను' అని తెలిపారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా విజయ్ చెప్పిన గర్ల్‌ఫ్రెండ్ ఎవరంటూ మరోసారి చర్చ మొదలైంది.